బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు

పామర్రు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని అతిథులు అన్నారు. అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యాన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాలుగురోడ్ల కూడలిలో, కొరముక్కువానిపురంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ డి.అశోక్‌కుమార్, మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, ఎంపీటీసీలు టి.శ్రీనివాసరావు, ఉప సర్పంచ్‌లు డి.బాలవెంకటేశ్వరరెడ్డి, నేతలు పాల్గొన్నారు.

పామర్రు పంచాయతీ కార్యాలయం వద్ద

స్థానిక పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి సర్పంచ్ కేతావతు కస్తూరి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ డి.బాల వెంకటేశ్వరరెడ్డి, నేతలు నందిపు నాంచారయ్య కార్యదర్శి సలీం తదితరులు పాల్గొన్నారు.

■ అడ్డాడ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ కేక్ కోశారు. సర్పంచ్ పామర్తి త్రినేత్రి, నేతలు వెంకటేష్ పాల్గొన్నారు. జమీగొల్వేపల్లిలో పార్టీ సీనియర్ నేత వల్లభనేని బుల్లిబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘం, ఘంటసాల కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో చాట్లవానిపురంలోని విజన్ లైఫ్ సెంటర్‌లో అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాపీఠం అధ్యక్షులు మురళీకృష్ణ, సంక్షేమ సంఘ అధ్యక్షులు సాల్మన్ కొల్లాబత్తుల, కనగాల బుజ్జి, చాట్ల ఏసుపాదం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

■ పామర్రు(పమిడిముక్కల): పమిడిముక్కల మండలం గురజాడ మగ్గాల మాలపల్లి నారాయణపురం, చోరగుడి గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహానికి పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మండల సచివాలయ కన్వీనర్ జగన్, మొవ్వ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొడాలి రాంబాబు, రెడ్డిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంభపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: పేదల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని ఎంపీపీ గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను శుక్రవారం జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లీశ్వరిలతో కలసి ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనగాని వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్ నాగార్జున, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మోటూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గొర్రె పాండురంగారావు, మోటూరు సర్పంచ్ కొరగంటి పద్మ, పం



పమిడిముక్కల మండలం గురజాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

డులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బిళ్లపాడులో అంబేడ్కర్ యూత్ సభ్యుడు కర్రే వెంకటగిరి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి యూత్ సభ్యులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో మొండు జోజిబాబు, డాల్ఫిన్, శాస్త్రి, శంకర్, నాంచారయ్య పాల్గొన్నారు.

మొవ్వ: కూచిపూడి, మొవ్వ గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతీ, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పూలదండలేసి నివాళులర్పించారు.

పెదపారుపూడి: పెదపారుపూడి, జమిదింటకుర్రు, గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొర్నిపాడులో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. ఎంపీపీ గోగం సురేష్ తదితరులు పాల్గొన్నారు. తమ్మలంపాడు, వెంట్రప్రగడ, భూషణగుళ్ల, యలమర్రు, నాగాపురం, దూళ్లవానిగూడెం, సోమర్రాడు తదితర గ్రామాల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు ఎంపీపీ గోగం సురేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, చేబ్రోలు సుజాత, మాజీ జెడ్పీటీసీ మూల్పూరి హరీష, పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు(తోట్లవల్లూరు): గురువిందపల్లి, రొయ్యూరు, తోట్లవల్లూరు, యాకమూరు, గరికపర్రు, కుమ్మమూరు గ్రామ శివారు మద్దులవాని గూడెంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు.

■ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

కై కలూరు: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నోబుల్ అన్నారు. కైకలూరు, వింజరం, ఆచవరం, ఆనందరావుపేట, తామరకొల్లు, చింతలమోడి, బర్రింకలగరువు, ఇందిరా కాలనీ, కలిదిండి, గుర్వాయిపాలెం, మద్వానిగూడెం, గొల్లగూడెం, తాడినాడు, రామవరం, వరహాపట్నం, గోపవరంలో నివాళులర్పించారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ స్టేట్ మాజీ కన్వీనర్, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత నెహ్రూనగర్ యువత ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కేక్‌ను చిత్తర్వుతో కట్ చేయించారు. లంకాదొడ్డిలో అంబేడ్కర్ విగ్రహాలకు చిత్తర్వు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరారవు, వైఎస్సార్ సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు డోకాల కనకరత్నారావు, తాళ్లూరి మాధవ్, దళిత ఫెడరేషన్ అధ్యక్షుడు పెయ్యల సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు శాయన హరిప్రసాద్, గుదే రవి, అల్లూరి ఆంజనేయులు, మహారెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుచుకుంటున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ అన్నారు.

సుమమాల సేవా సంస్థ ఆధ్వర్యంలో కై కలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి అధ్యక్షతన తాలూకా సెంటర్ వద్ద అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం రాత్రి జయంతోత్సవ బహిరంగ సభ నిర్వహించారు. ఏయూ ప్రొఫెసర్ డాక్టర్ గోవాడ వీర్రాజు, ఎంపీపీ అడవి కృష్ణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెకర్ ఘంటా సంధ్య, సుమమాల సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి శిఖనం షాలేమురాజు, ఏఎంసీ చైర్మన్ దండే పుష్పలత, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మగడ్డ భిక్షాలు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యే డీఎన్నార్



గుడివాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద నివాళులర్పించిన ఎంపీపీ, జెడ్పీటీసీలు



బిళ్లపాడులో అంబేడ్కర్‌కు నివాళులర్పించిన అంబేడ్కర్ యూత్ సభ్యులు



తమ్మలంపాడులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ సురేష్ తదితరులు

అంబేడ్కర్ అడుగు జాడల్లో.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన

గుడివాడ టౌన్: బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని గుడి వాడ ఎమ్మెల్యే కొడాలి నాని తెలిపారు. వైఎస్సార్ సీపీ స్థానిక కార్యాలయంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, మండలి హనుమంతరావు, చింతల భాస్కరరావు, దళిత నాయకులు వెంపటి సైమన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజి, మామిళ్ల ఎలీషా, రాజేష్, సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

■ ఆర్డీఓ కార్యాలయంలో డీటీ బాలాజీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి జరిపారు.

■ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

■ స్థానిక ఎన్జీవోస్ హోంలో ఎన్జీఓస్ అసోసియేషన్, ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా 40 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో



నందివాడ ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న ఆదాం, తదితరులు

సంఘ అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫరీద్ బాషా, జి.రాజేంద్రప్రసాద్, ఏపీ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్యాము, పట్టణ అధ్యక్షుడు సునీల్, కార్యదర్శి కంచెర్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక సీపీఎం కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సిపి రెడ్డి, పలువురు నేతలు నివాళులర్పించారు.

■ స్థానిక అంబేడ్కర్ భవన్‌లో పట్టణ దళిత సంఘాల నాయకులు కారె శ్రీనివాసరావు, ఇంటి స్వామిదాసులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి జయరాజు. కారె జోసఫ్, బెజ్జం సువర్ణరాజు, జి సురేష్, బొడ్డు విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

■ ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీలామహల్ రోడ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్లబ్ అధ్యక్షుడు ఎంసీహెచ్ నారాయణరెడ్డి, కోశాధికారి లక్ష్మీ నారాయణరెడ్డి, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నాయకులు సీతారామయ్య, సీహెచ్ పీటర్, ఎం.శ్రీనివాసరావు, కె.సతీష్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు

■ నందివాడ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, ఎంపీడీఓ బీవై విష్ణుప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. తుమ్మలపల్లిలో సర్పంచ్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిపారు. గ్రామ మాజీ సర్పంచ్‌లు గూడపాటి వెంకటేశ్వరరావు, పరిమె అమృత్ బాబు తదితరులు పాల్గొన్నారు. కుదరవల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీటీసీ చైతన్యజ్యోతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

ప్రజా నినాదం.. జగనన్నే మా భవిష్యత్తు

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామంలో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామంలోని ఇంటింటికీ తిరిగి వారికి ప్రభుత్వం పథకాలను వివరిస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని తెలియజేశామన్నారు. ఇంటి యజమాని అనుమతితో ఇంటి వద్ద జగన్ స్టిక్కర్‌ను అతికించామని చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శ్రీలక్ష్మి వైఎస్సార్ సీపీ నాయకులు దేవరపల్లి చంద్రశేఖర్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, నేతలు పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ ప్రజల నుంచి వచ్చిన నినాదమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని మండలంలో కొట్టాడ, పల్లెవాడ, భుజబలపట్నం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని స్టిక్కర్లు అంటించారు. వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్‌లు దుట్టామణి, ఎంపీటీసీ సభ్యులు సిద్ధాబత్తుల సువర్ణ, పెన్మత్స సూర్యనారాయణరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు గంగుల అశోక్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు సోమల శ్యామ్‌సుందర్, నాయకులు సయ్యపురాజు గుర్రాజు, భాష్యం కిషోర్, జాన్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

■ అంబేడ్కర్ జయంతి సందర్భంగా భుజబలపట్నం గ్రామంలో యువత ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, నాయకులు గురజాల వేణు, సయ్యపరాజు గుర్రాజు, వాసవి రవి, జంగం మోషే, తదితరులు పాల్గొన్నారు.



కొట్టాడలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



దేవరపల్లిలో బుక్‌లెట్లు, స్టిక్కర్లతో జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, ఇతర నేతలు

అగ్నిప్రమాదాలపై అవగాహన ఉండాలి

పామర్రు: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి రాంబాబు తెలిపారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో తరచూ జరిగే అగ్ని ప్రమాదాల నివారణపై గ్రామాల్లో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయన్నారు.

ఒక్కోరోజు ఒక్కోచోట వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తొలిరోజు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పామర్రులో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభిస్తున్న అగ్నిమాపక అధికారి రాంబాబు

గుడివాడ టౌన్: స్థానిక ఫైర్ స్టేషన్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వారోత్సవాలను ప్రారంభించారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్‌బీ పెద్దిరాజు, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి ఆంజనేయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కైకలూరు: అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కైకలూరు పట్టణ సీఐ ఎంవీఎస్ నాగరాజు అన్నారు. ఏపీ విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించి వాహనాన్ని సీఐ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. కై కలూరు అగ్నిమాపకాధికారి క్రాంతికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి శనివారం వాడపల్లికి ఆర్టీసీ బస్సు

గుడివాడ టౌన్: గుడివాడ పరిసర ప్రాంత భక్తులను దృష్టిలో ఉంచుకుని కోనసీమ తిరుమల వాడపల్లికి ప్రతి శనివారం ఆర్టీసీ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జి రాజేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 5 గంటలకు గుడివాడలో బయలుదేరి 10 గంటలకు వాడపల్లి చేరుకుంటుందని పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని అదేరోజు బయలుదేరి రాత్రి 8 గంటలకు గుడివాడ చేరుకుంటుందని పేర్కొన్నారు. అల్ట్రా డీలక్స్ పుష్‌బ్యాక్ సీట్లతో నడిపే ఈ బస్సు టికెట్ ధర రూ 600గా నిర్ణయించామని తెలిపారు.

ప్రజాసేవకు అంకితం కావాలి

ముదినేపల్లి రూరల్: శాంతిభద్రతలను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తోన్న పోలీసు సిబ్బంది ప్రజాసేవలో అంకితం కావాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఎస్సై షణ్ముఖసాయి ఆధ్వర్యంలో స్థానిక పీఎస్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. హెడ్‌కానిస్టేబుల్ మోదుగ శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలతో సమస్యల పరిష్కారం

ముదినేపల్లి రూరల్: గ్రామ సభలతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని సర్పంచ్‌లు పేర్కొన్నారు. ముదినేపల్లి మండలం అల్లూరు, బొమ్మినంపాడు, చిగురుకోట, చినపాలపర్రు, దాకరం, ముదినేపల్లి, పెయ్యేరు, పెదపాలపర్రు, పంచాయతీల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ముదినేపల్లి గ్రామసభలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ మాట్లాడుతూ గ్రామ సభల వల్ల పంచాయతీల్లో జరిగే పాలనా వ్యవహారాలు ప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు వర్గాల మధ్య ఘర్షణ.. పలువురికి గాయాలు

పామర్రు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ జయంతి ఉత్సవంలో భాగంగా శుక్రవారం పామర్రు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఒకే సామాజిక వర్గానికి చెందిన రెండు వర్గాల యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పామర్రు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీఐ వెంకటనారాయణ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో కలిసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఘర్షణలో పలువురు స్వల్పంగా గాయపడ్డారని చెప్పారు. పెదపారుపూడి ఎస్‌ఐ నాగ కల్యాణి కూడా ఇక్కడకు వచ్చి పరిస్థితిని పరిశీలించారు. ఆ ప్రాంతంలో ఇద్దరు ఏఎస్‌ఐలు, సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.



ఘటనా స్థలం వద్ద పరిస్థితిని అదుపు చేస్తున్న పోలీసులు

పంట బోదె అభివృద్ధి పనులు

మండవల్లి: మండలంలోని అయ్యావారిరుద్రవరంలో శుక్రవారం మంచినీటి చెరువుకు వెళ్లే బోదె పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటీఏ నవీన్ మాట్లాడుతూ రూ.2.20 లక్షలతో ఈ పనులను 87 మంది కూలీలు చేసినట్టు తెలిపారు. ఉపాధి పనుల ద్వారా పంటకాల్వలను అభివృద్ధి చేస్తే సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు.

క్లుప్తంగా

ఘనంగా అయ్యప్ప జన్మదినోత్సవం



పామర్రు(పమిడిముక్కల): చోరగుడి గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి పుట్టిన రోజు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్పకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అయ్యప్ప భజన జరిగింది. మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు.

పామర్రులో

గ్రామంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గురుస్వామి బొగ్గరపు సాయిబాబు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. స్వామికి శరణు ఘోష అనంతరం విశేషంగా పూజలు చేశారు.

బాటసారుల దాహార్తి తీర్చడానికే..



కొండిపర్రు(పామర్రు): వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు ఉపయోగపడతాయని సర్పంచ్ మట్టా వినయ్ అన్నారు. కొండిపర్రులోని శ్రీ ధర్మ చెరువు సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ సంస్థకు భూమిని దానం ఇచ్చిన దాత ఆశయం మేరకు కొన్నేళ్లుగా సంస్థ ద్వారా వచ్చిన నిధులతో గ్రామంలోని విజయవాడ–మచిలీపట్నం జాతీయ రహదారిపై చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బాటసారులకు చల్లని తాగునీటిని అందిస్తున్నామన్నారు. తొలిరోజు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీధర్మ చెరువు సంస్థ కార్యనిర్వహణాధికారి సలాది వెంకట సుబ్బారావు, గ్రామస్తులు కూసం మల్లేశ్వరరెడ్డి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ జయమంగళకు అభినందన సభ

కైకలూరు: శాసన మండలి సభ్యుడిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన జయమంగళ వెంకట రమణకు ఆటపాక క్యాంపు కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం 5 గంటలకు అభినందన సభ ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన అభిమానులు శుక్రవారం తెలిపారు. అదే రోజు జయమంగళ పుట్టిన రోజు కూడా కావడంతో సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

చిత్రలేఖనంలో అఖిలాండేశ్వరికి జిల్లా ద్వితీయం



కైకలూరు(కలిదిండి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏలూరు జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో కలిదిండి మండలం గుర్వాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని రాజులపాటి అఖిలాండేశ్వరి ద్వితీయ స్థానం సాధించారు. ఆమెకు చింతలపూడి వీకేఎం కన్వెన్షన్ హాల్లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రశంసా పత్రంతో పాటు రూ.5000 నగదును శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు.